# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 09.11.2024 | 24 క్యారెట్లు 79,215.00 | కిలో వెండి 98,302.00 | 31 °C | సంపుటి:3 | సంచిక:18

www.vishalabharati.com




## మూసీ విషయంలో తగ్గేదేలే

- మంచి నీటి సరస్సుగా మారుస్తాం
- నల్గొండ ప్రజలకు గోదావరి జలాలు అందిస్తాం
- కేసీఆర్, కేటీఆర్ తప్పు చేసినట్లు తేలితే జైలుకే
- కాంగ్రెస్, బీజేపీ కలిసాయంటున్న వాళ్లు పిచ్చోళ్లే
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

..మిగతా 2 లో

# మూసీని అడ్డుకుంటే కేసీఆర్‌కు కుక్క చావే..

## ఎవడు అడ్డొచ్చినా బుల్డోజర్లతో తొక్కిస్తా





- బీఆర్ఎస్, బీజేపీ మన కాళ్లల్లో కట్టె పెడుతున్నరు
- మూసీ అణుబాంబు కంటే ప్రమాదంగా మారబోతోంది
- పరివాహక ప్రాంతాల్లో దారుణ పరిస్థితులు
- నీళ్లు, కూరగాయలు, పాలు అన్నీ కలుషితమే
- మోడీ గంగను శుద్ధి చేస్తే.. మనం మూసీని చేయొద్దా..?
- ఈరోజు నా జన్మదినం కాదు... నా జన్మధన్యం
- ఎంతో మందితో చర్చించిన తర్వాతే మూసీ పునరుజ్జీవం
- ఇది ట్రైలర్ మాత్రమే.. జనవరిలో సినిమా చూపిస్తా
- వాడపల్లి నుంచి చార్మినార్ వరకు పాదయాత్ర చేస్తా
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మూసీ ప్రక్షాళనకు కొంతమంది దుర్మార్గులు అడ్డొస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అడ్డుపడే వారిలో బీఆర్ఎస్ ముందుందని అన్నారు. మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకోవాలని చూస్తే ఎవరినైనా బుల్డోజర్లో తొక్కిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే కేసీఆర్‌కు కుక్కచావు తప్పదని హెచ్చరించారు. ఈ పాదయాత్ర ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా జనవరిలో చూపిస్తానని.. వాడపల్లి నుంచి చార్మినార్‌కు వరకు పాదయాత్ర చేస్తానని తెలిపారు. మూసీ ప్రక్షాళనకు నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా సంగెం నుంచి సంకల్ప పాదయాత్ర చేపట్టారు. సంగెంభీమలింగంధర్మారెడ్డిపల్లి కెనాల్ నుంచి నాగిరెడ్డిపల్లి వరకు (దాదాపు 2.5 కిలోమీటర్లు) పాదయాత్ర కొనసాగింది. అంతకుముందు సంగెం మూసీ నది ఒడ్డునున్న భీమలింగం వద్ద సీఎం పూజలు చేశారు. పాదయాత్ర అనంతరం సభాస్థలికి చేరుకున్నారు. అక్కడ స్థానిక మత్స్యకారులు, నేతన్నలు, రైతులు, ఇతర చేతివృత్తిదారులతో ముచ్చటించారు. మూసీ వల్ల కలిగే సమస్యలను వారు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మూసీ పరివాహక ప్రాంతంలో దారుణ పరిస్థితులు

..మిగతా 2 లో

# సొల్లు కార్చుకుంటే జేబులు గుల్లే

## హైదరాబాద్ పబ్బుల్లో హనీట్రాప్



- అందమైన అమ్మాయిలతో యువకులకు వల
- ఐటీ కారిడార్‌లో బయటపడ్డ కొత్త ఫ్రాడ్
- అబ్బాయిలూ తస్మాత్ జాగ్రత్త
- ఎక్స్ వేదికగా పోలీసుల ఆసక్తికర పోస్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇటీవల చాలా మంది అబ్బాయిలు.. కొత్తగా పరిచయం అయిన కొంత మంది అమ్మాయిల మోజులో పడి జేబు ఖాళీ చేసుకుంటున్నారు. చివరకు మోసపోయామని గ్రహించి కంగుతింటున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ పోలీస్ అధికారిక ఖాతా ఎక్స్ వేదికగా తాజాగా ఓ ఆసక్తికర పోస్ట్ చేసింది. కొత్త తరహా మోసం.. హోటల్స్, పబ్ అంటూ వెళ్ళగానే అందమైన అమ్మాయి తారసపడుతుంది. కవ్విస్తుంది.. మురిపిస్తుంది.. మైమరిపిస్తుంది. మిమ్మల్ని ఆశల పల్లకిలో ఉంచి మీ హోటల్ లేదా పబ్ బిల్ అమాంతం పెరిగేలా చేస్తుంది. ఆ డబ్బును పబ్‌కి కట్టేలా ఒత్తిడి చేసి మిమ్మల్ని మోసం చేస్తుంది. పబ్స్‌కి వెళ్ళినప్పుడు తస్మాత్ జాగ్రత్త.. అంటూ అబ్బాయిల అవగాహన కోసం ట్వీట్ చేశారు. కాగా, ఇటీవల హైదరాబాద్ నగరంలో ఓ అమ్మాయి, పబ్ చేతిలో చాలా మంది అబ్బాయిలు మోసపోయి.. రూ. 20 వేల నుంచి 60 వేలకు పైగా బిల్ చేయించి జేబులు ఖాళీ చేయించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఐటీ కారిడార్‌లో ఈ కొత్త తరహా ఫ్రాడ్ బయటపడింది. డేటింగ్ యాప్‌లో పరిచయమైన యువకులకు వాట్సాప్‌లో అమ్మాయిలతో మెసేజ్ చేయించి కలుద్దామని చెప్పి పబ్‌కు తీసుకువెళ్లి అక్కడ ఖరీదైన మద్యం కొనుగోలు చేయించి రెండింతల డబ్బులు వసూలు చేస్తూ పబ్ ఓనర్లు దోపిడీ చేస్తున్నారు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నగరంలో ఉండే యువకుడికి డేటింగ్ యాప్‌లో రితికా అనే యువతి

..మిగతా 2 లో



# బీరు సీసాలో కప్ప?

- కంగుతిన్న మందుబాబు
- వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్
- వైరల్ అవుతున్న వీడియో
- విచారణ జరపాలంటూ నెటిజన్ల ఫైర్

..మిగతా 2 లో



# నవంబర్ 18 లాస్ట్ డేట్

- పదోతరగతి ఫీజు తేదీలు వెల్లడి
- ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించం
- పరీక్షల విభాగం సంచాలకుల ప్రకటన

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మార్చి నెలలో జరగనున్న పదో తరగతి పరీక్షల కోసం రుసుము చెల్లింపు తేదీలను ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల

..మిగతా 2 లో

# బీజేపీలోకి హరీశ్‌రావు..?



- వస్తానంటే చేర్చుకోవటం నా ఒక్కడి వల్ల కాదు
- పార్టీలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్
- రేవంత్, కేటీఆర్ కాంప్రమైజ్ అయ్యారు
- త్వరలో బీఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయం
- ఎమ్మెల్యేలు ఉంటరో పోతరో తెల్వదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు బీజేపీలో చేరతారా? అన్న చర్చపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో క్రెడిబిలిటీ ఉన్న నాయకుడు హరీష్ రావు మాత్రమేనన్నారు. ఆయన బీజేపీలోకి వస్తానంటే చేర్చుకోవడం తన ఒక్కడి నిర్ణయం కాదన్నారు. పార్టీలో అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2 లో

# నేను హైదరాబాద్‌లో ఉన్నా

- నా అరెస్టు కోసం రేవంత్ ఉవ్విళ్లూరుతున్నారు
- మీ ఏజెన్సీలను ఎప్పుడు పంపినా ఓకే
- అవసరమైతే కేక్‌కూడా కట్ చేయిస్తా
- హ్యాపీ బర్త్ డే రేవంత్
- ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్‌గా మారిపోయింది. కేటీఆర్ అరెస్టు అవుతారనే ప్రచారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. విచారణ పూర్తయ్యాకే చర్యలు చేపడతామని.. విచారణ లేకుండా చర్యలు చేపట్టబోమంటూ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో సింపతి డ్రామాలకు అవకాశం ఇవ్వబోమంటూ క్లారిటీ ఇచ్చారు. ఇక విచారణ నివేదికను అసెంబ్లీ ముందుంచేలా చర్యలు

..మిగతా 2 లో



# యాదాద్రి ఇక యాదగిరిగుట్ట

- టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డు
- వెంటనే పేరు మార్చాలని సీఎం ఆదేశాలు
- ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

2 లో

## అదరగొట్టిన టీమ్ఇండియా..

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**
సఫారీల గడ్డపై భారత యువ జట్టు అదరగొట్టింది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టీ20 పోరులో 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత సంజు శాంసన్ (107: 50 బంతుల్లో 10 సిక్స్‌లు, 7 ఫోర్లు) విశ్వరూపం చూపిన వేళ భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సఫారీలు.. భారత బౌలర్ల దెబ్బకు 17.5 ఓవర్లలోనే 141 పరుగులకే పరిమితమయ్యారు. ఆ జట్టులో స్టార్ ఆటగాడు క్లాసెన్ (25) టాప్ స్కోరర్. మిగతావారు విఫలమయ్యారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 3, రవి బిష్ణోయ్ 3, అవేశ్ ఖాన్ 2, అర్ష్‌దీప్ సింగ్ ఒక వికెట్ పడగొట్టారు. రెండో టీ20 గబెరా వేదికగా ఆదివారం జరగనుంది.



## సొల్లు కార్చుకుంటే జేబులు గుల్లే

మొదటిపేజీ తరువాయి

పరిచయం అయింది. తాను మేకప్ ఆర్టిస్టుగా పనిచేస్తున్నానని, నగరానికి కొత్తగా వచ్చానని చెప్పిన రితికా, ఇద్దరం ఒక ప్రాంతంలో కలుద్దామని చెప్పింది. వెంటనే అంగీకరించిన యువకుడిని హైటెక్‌సిటీ మెట్రోస్టేషన్ సమీపంలోని పబ్‌కు రావాలని సూచించింది. మెట్రో స్టేషన్ వద్ద యువతిని కలిసిన తర్వాత ఇద్దరు కలిసి సమీపంలోని పబ్‌కు వెళ్లారు. పబ్‌లోకి వెళ్లిన తర్వాత యువతి ఖరీదైన మద్యం, భోజనం ఆర్డర్ చేసింది.మద్యం, భోజనం కలిపి బిల్లు రూ.40 వేలు రావడంతో తప్పని పరిస్థితుల్లో చెల్లించి బయటపడ్డాడు. ఈ పబ్‌లో ఇదే తరహా మోసాలు జరుగుతున్నట్లు గుర్తించిన ఇతడు, సోషల్ మీడియాలో తన గోడును వెల్లబుచ్చాడు. అతడితో పాటు మరో వ్యక్తి కూడా తనకు ఇదే తరహాలో రూ. 16 వేలు టోపీ పెట్టారని ఆవేదన వెళ్లగక్కారు. డేటింగ్ యాప్‌లో పరిచయమైన వెంటనే పబ్‌కు ఆహ్వానించడం, భారీ స్థాయిలో బిల్లులు చేయడం జరిగిందని కొందరు తమకు జరిగిన అనుభవాలను పంచుకున్నారు. హైటెక్‌సిటీ మెట్రోస్టేషన్ సమీపంలోని మోష్ పబ్‌లోనే ఈ తరహా సంఘటనలు వెలుగులోకి రావడంతో పబ్ నిర్వాహకులు, మహిళలను ఏర్పాటు చేసుకొని ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు

ఈ సంఘటన అనంతరం బాధిత యువకుడు గూగుల్‌లో పబ్‌కు సంబంధించిన రివ్యూలను వెతికాడు. తనతో పాటు మరికొంతమంది యువకులు ఇదే తరహాలో మోసపోయినట్లు గుర్తించారు. డేటింగ్ యాప్‌ద్వారా అమ్మాయితో అబ్బాయిలను ట్రాప్ చేయించిన పబ్ మేనేజ్‌మెంట్ చీటింగ్ చేయిస్తుందని గుర్తించారు. పబ్ వసూలు చేసిన బిల్లు, తనకు జరిగిన చీటింగ్‌పై బాధితుడు సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. ఇది కాస్తా వైరల్‌గా మారి పోలీసుల దృష్టికి వెళ్లింది. దీంతో మాదాపూర్ పోలీసులు శుక్రవారం సుమోటోగా ఫిర్యాదు స్వీకరించి మోష్ పబ్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డేటింగ్ యాప్‌లో పరిచయమైన వారితో మోసాలు జరిగే అవకాశముందని, అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## బీరు సీసాలో కప్ప?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఓ వ్యక్తి చల్లని సాయంత్రం తీరిగ్గా కూర్చుని మందు కొట్టాలనుకున్నాడు. వైన్ షాపునకు వెళ్లాడు చల్లని బీరు తెచ్చుకున్నాడు. ఇక కుమ్మేద్దామనుకునే లోపు ఆ వ్యక్తికి అందులో ఏవో చెత్తలాంటి అవశేషాలు కనిపించాయి. దీంతో కంగుతిన్న సదరు వ్యక్తి ఏం చేయాలో తెలియక షాక్ గురయ్యాడు. బీర్‌లో ఉంది కప్పనే అని భావించి వీడియో తీసి సోషల్ మీడియాలో వేశాడు. ఇంకేముంది ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అయింది. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండల కేంద్రంలో జరిగింది.

నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఓ వ్యక్తి వైన్‌షాపునకు వెళ్లాడు. అక్కడ ఒక బ్లాక్ బస్టర్ బీర్‌ను కొన్నాడు. ఇంటికి తీసుకొచ్చి తాగుదామని పట్టుకొని వెళ్లాడు. తీరా ఇంటికి వెళ్లి తాగుదామని చూసే లోపు అందులో నల్లగా చెత్త మాదిరి ఏవో అవశేషాలు కనిపించాయి. అది కప్ప అని భావించి షాక్‌కు గురయ్యాడు. వెంటనే తిరిగి వైన్‌షాపుకెళ్లి ఆ బాటిల్ తిరిగిచ్చి వైన్‌షాపు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. వైన్‌షాపు నిర్వాహకులు ఆ వ్యక్తికి డబ్బులు ఇచ్చి అక్కడి నుంచి పంపించేశారు. వైన్‌షాప్ నుంచి తిరిగొచ్చాక అంతకు ముందు తీసిన వీడియోను సామాజిక మాధ్యమంలో పోస్టు చేశాడు. వీడియో ట్రెండ్ అవడంతో ఎక్సైజ్ పోలీసుల వరకు చేరింది. దీంతో బీర్‌లో ఆ నల్లని చెత్త ఏంటని వారు వైన్‌షాపు కెళ్లి విచారించారు.

ఈ క్రమంలో ఎక్సైజ్ సీఐ వివరణ ఇచ్చారు. బీరులో ఉన్నది కప్ప అవశేషం కాదని, చెత్తలాంటి పదార్థమని తెలిపారు. అయితే ఈ విషయంపై మాత్రం నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీర్‌లో ఉన్నది కప్ప అయినా, చెత్త అయినా ప్రమాదమే కదా అని మండిపడుతున్నారు. ఆ బీరును చూడకుండా తాగితే సదరు వ్యక్తి ప్రాణాలు ఏం కావాలని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు.

## బీజేపీలోకి హరీశ్‌రావు..?

మొదటిపేజీ తరువాయి



తెలంగాణ యాక్టివ్ సీఎం అని, రేవంత్ రెడ్డి, కేటీఆర్ రాష్ట్రంలో కాంప్రమైజ్ పాలిటిక్స్ నడుపుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే మొన్న జన్వాడ కేసును వదిలేశారని ఆరోపించారు. కేటీఆర్ ను రేవంత్ సర్కారు అరెస్టు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో కూడా లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ బావమర్ది మీద కేసైతే ఎమ్మెల్యేలంతా వెళ్లారని, ఆ పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని అన్నారు.

### త్వరలో బీఆర్ఎస్ ఖాళీ..

కేటీఆర్‌కు అహంకార ధోరణి తగ్గలేదని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్ కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీలో ఉంటారో.. లేదో తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. త్వరలో ఆ పార్టీ ఖాళీ కావడం ఖాయమన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచుల పొట్టగొట్టి.. ఇప్పుడు వాళ్ల పక్షానే ఆందోళనకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ వాళ్లను ఉద్యమాలకు పిలిస్తే నష్టపోతామని ఆందోళనకారులు కూడా ఆలోచించాలని అన్నారు. ప్రధాని మోదీని కేటీఆర్ ఏకవచనంతో పిలుస్తున్నారని.. డబ్బుతోనే అహం తలకెక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని తన సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ గత చరిత్ర, వాళ్ల నాన్న చేసిన వ్యాపారం అందరికీ తెలుసునని అన్నారు. ఆయనకు ఆయనే మలేషియా పారిపోయాడని కేటీఆర్ ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.

### రేవంత్ ఆ విషయాన్ని మరవొద్దు

రేవంత్ రెడ్డి గారూ... మిమ్మల్ని కేసీఆర్ జైలుకు పంపిన విషయం మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కన్నబిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టారని వ్యాఖ్యానించారు. జైలుకు పంపిన విషయం రేవంత్ మరిచిపోయారేమో... అలాంటి వారితో కాంప్రమైజ్ అవుతున్నారా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు కేసులపై కాంగ్రెస్ నేతలు హంగామా చేశారని, కానీ ఇప్పుడు వారి మధ్య ఒప్పందం కుదరడం వల్లే అరెస్ట్ చేయడం లేదని విమర్శించారు.

# మూసీ విషయంలో తగ్గేదేలే

- మంచి నీటి సరస్సుగా మారుస్తాం
- నల్గొండ ప్రజలకు గోదావరి జలాలు అందిస్తాం
- కేసీఆర్, కేటీఆర్ తప్పు చేసినట్లు తేలితే జైలుకే
- కాంగ్రెస్, బీజేపీ కలిసాయంటున్న వాళ్లు పిచ్చోళ్లే
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
మూసీ నది విషయంలో వెనక్కి తగ్గమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ పునరుజ్జీవన సంకల్ప పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. మూసీ ప్రక్షాళనపై ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ నదిని మంచి నీటి సరస్సుగా మార్చుతామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూసీ నదిని ప్రక్షాళన చేద్దామనుకున్నామని, సీమాంధ్ర పాలనలో నిధులు ఇవ్వకపోవడంతో చేయలేకపోయామని చెప్పారు. తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లలో మూసీని పట్టించుకోలేదన్నారు. త్వరలోనే మూసీ నది నీటిని సుద్ధీకరణ చేపడతామని, నల్గొండ ప్రజలకు గోదావరి జలాలు అందిస్తామని తెలిపారు. నిజాం కాలంలో మూసీ నది ఎలా ఉందో అదే విధంగా చేయాలని సీఎం నిర్ణయించారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అమెరికాలో చదువుకున్న మాజీ మంత్రి కేటీఆర్‌కు జ్ఞానం ఉందని అనుకున్నామని, అవసరం లేకపోయినా 50 వేల ఎకరాల భూమి సేకరించి మల్లన్న సాగర్ కట్టారని, ఆ నీళ్లు కిందకుగాని, పైకిగాని పోవడంలేదని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరిగేషన్‌కు రూ. 2 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని, రూ. 7 లక్షల కోట్లు అప్పు చేశారని మంత్రి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరైనా జైలుకు వెళ్లాల్సిందేనని తెలిపారు. కేసుల విచారణలో తప్పు తేలితే ఎంత పెద్ద వాళ్లకైనా జైలు తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయని ప్రచారం చేసే వ్యక్తులు పిచ్చోళ్లని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# మూసీని అడ్డుకుంటే కేసీఆర్‌కు కుక్క చావే..

మొదటిపేజీ తరువాయి

నెలకొన్నాయని తెలిపారు. ఇక్కడి ఉత్పత్తులను ఎవరూ కొనట్లేదని, ఈ ప్రాంతంలో కల్లు అమ్ముకునే పరిస్థితి కూడా లేదన్నారు. మూసీ నదిలో చేపలు బతుకుతున్నాయా? ఈ నది ఒడ్డున పెంచిన గొర్రెలను ఎవరూ కొనడం లేదు. మూసీ నది కలుషితం కావడంతో వ్యవసాయం చేయడం లేదు. మూసీ కాలుష్యం కారణంగా పట్టణాలు, గ్రామాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. మూసీ అణుబాంబు కంటే ప్రమాదకరంగా మారబోతోందని సీఎం రేవంత్ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మన కాళ్లల్లో కట్టె పెడుతున్నారని... మన జీవితంతో చెలగాటం ఆడుతుంటే.. చైతన్యంగా ఉండాలా లేదా అని ఆయన వ్యాఖ్యానించారు. ఒకడు అంటున్నాడు.. లక్ష 50 వేల కోట్లు మూసీకి పెడుతున్నారని, దాంట్లో 25 వేల కోట్లు రేవంత్ దోసిండు అంటున్నాడు.. ఓరి సన్నాసి.. నేను దోచుకోవాలి అంటే నల్గొండ ప్రజలు సొమ్ము అవసరమా.. నువ్వు తెచ్చిన ధరణిలో కోకాపేటపై ఫోకస్ పెడితే డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను పిలిచి నల్గొండ బాగుపడాలా వద్దా అని అడగండని సీఎం అన్నారు.

### మా వెంకన్నను బుల్డోజర్ ఎక్కిస్తా..

నకిలీ బీజేపీ నేతకు నా సూటి ప్రశ్న.. మోడీ గుజరాత్‌లో సబర్మతి నదిని బాగుచేసుకున్నారు.. మరి నా తెలంగాణలో మూసీని బాగు చేసుకోవద్దా.. అని సీఎం రేవంత్ అన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేయకుంటే నాకు జన్మనే లేదు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతా. మూసీ అభివృద్ధికి ఎవరెవరు అడ్డుపడుతారో పేర్లు ఇవ్వండి.. నల్గొండ జిల్లా ప్రజలతో బుల్డోజర్ తొక్కించకపోతే నా పేరే మార్చుకుంటా. ధైర్యం ఉంటే తేదీ చెప్పండి.. మా వెంకన్నని బుల్డోజర్ ఎక్కిస్త.. మా సామ్యూల్‌తో జెండా ఊపి తొక్కిస్త రండి.. అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎవరి దయా దాక్షిణ్యాలతో తాను సీఎం కుర్చీలో కూర్చోలేదన్నారు. మా ఎమ్మెల్యేలను భారీ మెజార్టీతో గెలిపించింది మీరే కదా అని తెలిపారు. మూసీకి అడ్డుపడితే కుక్క చావే గతి అని హెచ్చరించారు.

### జనవరి మొదటి వారంలో పాదయాత్ర

నల్లగొండ జిల్లా ప్రజలు ఒక పక్క ఫ్లోరైడ్, మరో పక్క మూసీ నీళ్లతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో హైదరాబాద్ ప్రజలకు జీవ నదిగా మూసీ ఉండేది... నల్లగొండ ప్రాంత ప్రజలకు పాడి పంటలకు నెలువుగా ఉండేదదన్నారు. నల్లగొండ, రంగారెడ్డి బిడ్డలను కాపాడుకునేందుకే మూసీ పునరుజ్జీవం చేస్తానన్నారు. దేవుడు నాకు చిన్న వయసులో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఇచ్చాని... ఈ అవకాశంతోనే నడుం బిగించి మూసీ పునరుజ్జీవం చేసేందుకు అడుగు ముందుకు వేశానన్నారు. మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ కంకణం కట్టుకుంది. నల్లగొండ జిల్లాలో మూడు అడుగులోడు (జగదీష్ రెడ్డిని ఉద్దేశించి) జర్రలో గెలిచాడన్నారు. నల్లగొండ ఉద్యమాల గడ్డ అని... వారి పౌరుషం ఏంటో మూసీని అడ్డుకుంటే చూపిస్తారన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటే నల్లగొండ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీ బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే పుట్టెడు దుఃఖం వచ్చింది కేసీఆర్.. మా ఆడబిడ్డలు.. పిల్లలు జీవితాంతం వికలాంగులు అయితున్నరు.. వాళ్ళ బాధ కనపడదా కేసీఆర్.. నీకు పాపం తగులుతుంది.. బిల్లా రంగాల వైపు ఉంటారా ..? మూసీ ప్రక్షాళన వైపు ఉంటారా చెప్పండి..' అని సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. రూ.2 కోట్లతో మూసీలో భీమలింగం శివయ్య చుట్టూ దర్శనం చేసుకునే రోడ్డు నిర్మిస్తామన్నారు. 30 రోజుల్లో ప్రాజెక్టు డిజైన్ పూర్తవుతుందన్నారు. జనవరి మొదటి వారంలో మూసీ, ఇషా నదులు కలిసే వాడపల్లి నుండి పాదయాత్ర మొదలు పెట్టి.. చార్మినార్ వరకు నడుస్తానని సీఎం తెలిపారు. హరీష్.. కేటీఆర్ నడుద్దాం రండి.. అంటూ పిలుపునిచ్చారు. ఇవాల్టి యాత్ర ట్రైలర్ మాత్రమేనని.. అసలు సినిమా జనవరిలో చూపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# యాదాద్రి ఇక యాదగిరిగుట్ట

- టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డు
- వెంటనే పేరు మార్చాలని సీఎం ఆదేశాలు
- ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
అధికారం చేపట్టినప్పటి నుంచి సంచలన నిర్ణయాలు తీసుకుంటూ, పరిపాలనలో దూసుకుపోతున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక మార్పునకు సిద్ధమయ్యారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇక నుంచి అన్ని రికార్డుల్లోనూ యాదాద్రి పేరుకి బదులుగా యాదగిరిగుట్టగానే వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు.

యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న భూ సేకరణను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని, అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలను వారం రోజుల్లో ఇవ్వాలని, అదే విధంగా ప్రపోజల్స్‌తో రావాలంటూ రేవంత్ రెడ్డి సూచించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అధికారులకు రేవంత్ స్పష్టం చేశారు.

### టీటీడీ తరహాలో టెంపుల్ బోర్డు

యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఆలయ బోర్డు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించిన తెలంగాణ సీఎం, టీటీడీ తరహాలో యాదగిరి టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని, ఇప్పుడు కూడా అదే విధంగా ఏర్పాట్లు చేయాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అదేవిధంగా విమాన గోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలన్న రేవంత్.. గోసంరక్షణకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని తెలిపారు.

### సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు..

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎంకు అర్చకులు వేదాశీర్వచనం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్ట చేరుకున్న సీఎంకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని సీఎం దర్శించుకున్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
09.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## మహిళల దుస్తులు పురుషులు కుట్టొద్దు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

పురుషుల దురుద్దేశాలను నిరోధించడంతో పాటు 'బ్యాడ్ టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు గానూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని పేర్కొంది. అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయని.. అలాంటి వాటి నుంచి మహిళలను రక్షించేందుకే ఈ ప్రతిపాదనలు చేశామని హిమానీ అగర్వాల్ వెల్లడించారు.



## ప్రజల అభిప్రాయం మేరకే నిర్మాణాలు చేపట్టాలి

- బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ మున్నూర్ రవీందర్

వనపర్తి, విశాల భారతి::

ఆయా పరిధిలో ప్రజల అభిప్రాయం మేరకే అధికారులు నిర్మాణాలు చేపట్టాలని బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మర్రి కుంట సమీపంలో ప్రధాన రహదారికి కల్వట్ కట్టడాన్ని వారు వ్యతిరేకించారు. కాల్వట్ కట్టడం కంటే ముందుగా రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలు తీసి నిర్మాణాలు చేపట్టాలని రోడ్డు , భవనాల శాఖ అధికారులు ప్రజల మీద దౌర్జన్యం చేసి ఇష్టానుసారంగా నిర్మాణం చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కట్టిన తర్వాత కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రధాన రోడ్డుపై దౌర్జన్యంగా నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణాలను బిజెపి నాయకులు సందర్శించి పరిశీలించారు. పనులను పరిశీలించిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఎంతో మందికి ఆదర్శం

- ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిగురుమామిడి, విశాల భారతి



తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న ముల్కనూర్ గ్రామ చౌరస్తాలో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సందడి మధ్య సీఎం జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎంతో మందికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేస్తూ ఆదర్శ పాలనను కొనసాగిస్తున్నారని చెప్పారు. మూసీ నది ఒడ్డున సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్,మాజీఉపసర్పంచ్ సాంబారి బాబు,పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల రాములు,నాయకులు ఇరుకుల ఆనంద్,ముసుకుల ప్రభాకర్ రెడ్డి,వంగపల్లి సాయిలు, బుస చంద్రయ్య,పైడిపల్లి చంద్రయ్య,మారెళ్ళ స్వామి,గట్టు రమేష్,మర్రి శ్రీనివాస్,బరిగేల మధుకర్. పైడిపల్లి సతీష్,లేంకల మహేష్,మర్రి రాజు, గుండా రాములు,పందిపెల్లి శ్రీనివాస్, పందిపెల్లి నవీన్,దొబ్బల మధు, జంగం శేఖర్,పందిపెల్లి సూరవ్వ,పందిపెల్లి అశోక్, అంబిగల్లా బాబు,భూత్కూరి శంకర్,అనంతుల రమేష్, పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు. చిన్న ముల్కనూరు గ్రామస్తుల తరపున, కాంగ్రెస్ పార్టీ తరపున మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

ఆర్మూర్, విశాల భారతి

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదినం సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని సి కన్వెన్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నవసిద్ధులగుట్ట ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు చేసి వసతి గృహాల కొరకు భూమి పూజ చేశారు. యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీను, నందిపే ట్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, గొడిసెరం భూమేష్ రెడ్డి, మోర్తాడ్ బోజరెడ్డి, దూద వెంకటేష్, రాముడ పోశెట్టి, వెల్మల్ గోపి,ఓంకార్, భోజెందర్,అల్లేపు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేను హైదరాబాద్‌లో ఉన్నా

మొదటిపేజీ తరువాయి భాగం



తీసుకుంటామని సీఎం చెప్పారు. ఇదిలా ఉండగా తన అరెస్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉవ్విల్లూరుతున్నారని కేటీఆర్ రియాక్టు అయ్యారు. ఇదే విషయంలో ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ వ్యంగ్యంగా శుభాకాంక్షలు చెబుతూ ఎక్స్‌లో పోస్టు చేశారు. తన మలేషియా టూర్‌ను క్యాన్సిల్ చేసుకుని, హైదరాబాద్‌లోనే ఉన్నానని మీ ఏజెన్సీలు వచ్చి కలవచ్చుని.. చాయ్ బిస్కట్లతో రెడీగా ఉన్నానంటూ తెలిపారు. ఒకవేళ వాళ్లు కోరితే బర్త్‌డే కేక్ కూడా కట్ చేపిస్తానంటూ కేటీఆర్ సెటైర్ వేశారు.

**మేఘాను అరెస్టు చేసే దమ్ముందా..?**

తన అరెస్టు కోసం ఉవ్విళ్ళూరుతున్న రేవంత్ రెడ్డికి.. మెఘా కృష్ణా రెడ్డిని సుంకిశాల ఘటనలో బ్లాక్ లిస్ట్ చెయ్యడానికి దమ్ముందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మేఘా కృష్ణారెడ్డికి అనుకూలంగా సీఎం వ్యవహార శైలి ఉందని అన్నారు. 'దమ్ముందా ఆ ఆంధ్రా కాంట్రాక్టర్‌ను ఆయన ఈస్ట్ ఇండియా కంపెనీ' కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ నుండి తీసివేయడానికి?' అంటూ ప్రశ్నలు సంధించారు. 'సీఎం అయ్యుండి మెఘాకు గులాంగిరీ చేస్తున్నావా..?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ లోపాల గురించి ప్రశ్నించే శక్తి రావడానికి మీకింకా ఎంత సమయం పడుతుంది..?' అని కేటీఆర్ ఆంగ్లంలో ప్రశ్న వేశారు. 'తెలంగాణకు తొలి ప్రాధాన్యం అనే ఆలోచన రావడానికి మీకు ఇంకా ఎన్ని రోజులు కావాలి..?' అని నిలదీశారు.

**అక్కడ కాదు ఇక్కడ చెయ్ పాదయాత్ర..**

సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రపైనా ట్విట్టర్ వేదిక కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఇళ్లు కూల్చి నల్గొండ మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించడం ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. కూల్చిన ఇళ్లు ఎక్కడ.. తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ.. అంటూ ధ్వజమెత్తారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు రేవంత్ రెడ్డి పాలన ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆగిన గుండె లెక్కడ, రగిలిన మనసులెక్కడ.. మీరు చేసిన ఎర్రరంగు మార్కింగ్ ఎక్కడ, మీరు చేస్తున్న పాదయాత్ర ఎక్కడ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మీ కుట్రలకు అంబర్‌పేట్ అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే పుట్టినరోజు వేడుకలను రేవంత్ రెడ్డి జరుపుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిల్‌సుఖ్ నగర్ ఢీలా పడ్డిందని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి అన్యాయాలకు ఆవేదనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి నల్గొండలో కాదని అన్నారు. హైదరాబాద్ వైపు చూడాలని, ఈ ప్రాంతంలో పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. తేలు మంత్రం వేయడం తెలియని వ్యక్తి.. పాము కాటుకు మంత్రం వేసినట్లు.. పాలన తెలియని రేవంత్ రెడ్డికి పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్లో మట్టి పోశారంటూ మండిపడ్డారు. నాయకత్వం అంటే కూల్చడం కాదు నిర్మించడమని అన్నారు. నాయకత్వం అంటే దారి తప్పడం కాదు చూపడమని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు.



## సీఎం రేవంత్ చేస్తున్న మూసి రివర్ పనులు దేశానికి ఆదర్శం

జహీరాబాద్, విశాల భారతి:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ మండలంలో పిచేర్యాగడి పాత తాండలో, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు తాండ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేస్తున్న మూసి రివర్ పనులు దేశానికి ఆదర్శంగా నిలవాబోతుంది అన్నారు. కావున విపక్షాలు చిల్లర బుద్ధిలు మాని అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిదంగా సీఎం రేవంత్ రెడ్డి పైన బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రాథోడ్ సంజీవ్ కుమార్, నాయకులు మంగు, విజేందర్, రవి, షేవ్య, నర్సింలు, పరుశురాం, దశరథ్, శివరాం, పరుశరామ్, సునీల్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 18 లాస్ట్ డేట్

మొదటిపేజీ తరువాయి భాగం

విభాగం సంచాలకులు ఓ ప్రకటనను విడుదల చేశారు. 'ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 18వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. రూ. 50 ఆలస్య రుసుముతో డిసెంబర్ రెండో తేదీ వరకు, రూ. 200 రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వ తేదీ వరకు గడువు, రూ. 500 ఆలస్య రుసుముతో చెల్లింపునకు డిసెంబర్ 21వ తేదీ వరకు గడువు ఇచ్చారు. ఫీజు చెల్లించే గడువు ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించే ప్రసక్తి లేదు' అని సంచాలకులు స్పష్టం చేశారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 పరీక్ష రుసుము కింద చెల్లించాల్సి ఉంటుంది. మూడు, అంతకంటె తక్కువ సబ్జెక్టులకు రూ. 110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఉంటే రూ. 124 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ. 125లతో పాటు మరో రూ. 60 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

# రేపటి నుంచి న్యాయం చేయలేను

- సుప్రీం సీజేఐ చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు
- వీడ్కోలు పలికిన న్యాయమూర్తులు
- ఎన్నో కీలక మార్పులు తెచ్చారు
- తదుపరి సీజేఐ కన్నా భావోద్వేగం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

భారత ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీం సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో చివరి సారిగా సీజేఐ హోదాలో ఆయన తన ప్రసంగాన్ని వినిపించారు. రేపటి నుంచి నేను తీర్పులు జారీ చేయలేను.. కానీ, నేను సంతృప్తిగా ఉన్నాను అంటూ ఆయన అన్నారు. తాను ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించాలని ఆయన వినమ్రంగా కోరారు. ''ఈ కోర్టే నన్ను ముందుకు నడిపించింది. ఇక్కడ మనకు తెలియని వ్యక్తులను కలుస్తాం. మీ అందరికీ, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇక్కడ ప్రతీ కేసు ప్రత్యకమే. ఒక కేసును పోలిన కేసు మరొకటి ఉండదు. నేను కోర్టులో, విధి నిర్వహణలో భాగంగా ఎవరినైనా బాధపెట్టి ఉంటే, దయచేసి నన్ను క్షమించాలని నేను కోరుతున్నాను. సీజేఐగా నా చివరి ప్రసంగానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చినందుకు ధన్యవాదాలు'' అని జస్టిస్ డీవై చంద్రచూడ్ తన వీడ్కోలు ప్రసంగంలో పేర్కొన్నారు.

**సంజీవ్ ఖన్నా భావోద్వేగం**

సీజేఐ చంద్రచూడ్ పదవీ విరమణ సందర్భంగా తదుపరి సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన్ను ఆత్మీయ ఆలింగనం చేసుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుప్రీంకోర్టును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆయన నిరంతరాయంగా చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో సుప్రీం కోర్టులో ఒక శూన్యత ఆవరిస్తుందంటూ ఎమోషనల్ అయ్యారు. ''న్యాయం అనే పెద్ద అరణ్యంలో ఒక ఎత్తైన వృక్షం వెనక్కి అడుగు వేస్తే.. పక్షులు తమ కిలకిలరావాలను ఆపేస్తాయి. గాలి దిశ మారుతుంది. మిగతా చెట్లు మారుతూ.. ఆ శూన్యతను భర్తీ చేస్తాయి. కానీ, ఆ అరణ్యం మాత్రం మళ్లీ ఎప్పటికీ ఒకేలా ఉండదు. సోమవారం నుంచి మేం మార్పును ఫీల్ అవ్వాల్సి వస్తుంది. ఈ న్యాయస్థానం స్తంభాల ద్వారా శూన్యత ప్రతిధ్వనిస్తుంది.



## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

విశాలభారతి, పాలకుర్తి

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పాలకుర్తి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తొర్రూరు పట్టణంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనునిత్యం ప్రజల కోసం పాటుపడే సీఎం రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కేక్‌ను స్వయంగా నాయకులందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో సహా నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, రేవంత్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు,

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
09.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**చిగురుమామిడి, విశాల భారతి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,రాష్ట్ర ప్రజలకు దగ్గరగా పరిపాలన చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలు, రైతన్నల సంక్షేమదేయంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అంచలంచలుగా ఎదిగిన సీఎం రేవంత్ రెడ్డి మాలాంటి యువతకు ఆదర్శమని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణుగోపాల్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొక్కిస శ్రీనివాస్, మండల యూత్ నాయకులు గొట్టె రఘుబాబు,వరకోలు సంతోష్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఠాకూర్ రాణ ప్రతాప్ సింగ్,తాజామాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, మాజీ వార్డ్ మెంబర్ మాడ శ్రీనివాస్,విజాక్ కన్వీనర్ కంది నాగరాజు,పిల్లి కొమురయ్య, నార్లపురం మల్లేశం, కాసిం,పిల్లి వెంకటేశం, పిల్లి స్వామి, గుళ్ళ రాజు,మ్యకాల రాజేందర్, కంది వేణు,సంధి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

**శాలిగౌరారం, విశాలభారతి:**

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాధవరం కలాం గ్రామానికి చెందిన దాసరి శ్రీవాణి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా దాసరి శ్రీ వాణి చిన్ననాటి మిత్రులు 200910 సంవత్సరంలోని పదవ తరగతి లో కలిసి చదువుకున్న స్నేహితులు శుక్రవారం శ్రీవాణి కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. శ్రీవాణి కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**

అడవిదేవులపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొదిల, శ్రీనివాస్ బండి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండాలని ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో రోజుల ఎదురుచూస్తున్న డీఎస్సీని విడుదల చేసి వందలాదిమంది కళ్ళల్లో కోటి కాంతుల దసరా నింపారని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రైతుల కోసం రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ ఉద్యోగాలు వంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రతి ఒక్క హామీలు నెరవేరుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు





## ధైర్యవంతమైన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

**ధర్పల్లి, విశాల భారతి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా ధర్పల్లి మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి శుక్రవారం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన 11 నెలల్లోనే రాష్ట్రంలోని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడని సమర్థవంతమైన, ధైర్యమైన నాయకుడు అని అన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెలిమిల నర్సయ్య,సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి,చెలిమిల శ్రీనివాస్, హమీద్,అనిల్,ఏబి నైజర్,ప్రతాప్ గౌడ్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.




## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:**

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. బాలికలకు ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే అత్యవసర సాయం కోసం 1098 కు ఫోన్ చేసి రక్షణ పొందవచ్చన్నారు. అన్యాయాలు అక్రమాలు అరాచకాల నుంచి తమను తాము కాపాడుకునేందుకు రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణలు కల్పించిందన్నారు. ఫోక్సో యాక్ట్, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్యాహక్కు చట్టం తదితర అంశాలపై జడ్జి అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని దాని సహకారానికి అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యలో రాణిస్తున్న పలువురు బాలికలకు జడ్జి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పినపాక, విశాలభారతి:**

మండలంలోని ఈ బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రైతుల కోసం రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ ఉద్యోగాలు వంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న గొప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రతి ఒక్క హామీలు నెరవేరుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిసెల రామనాథం, గంగిరెడ్డి వెంకట్రెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి, షేక్ బసిరుద్దీన్, తదితర పినపాక మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజల భద్రతకు పటిష్టమైన చర్యలు

- **గంజాయి రవాణాని పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి**
- **జిల్లా ఎస్పీ శబరిష్**

**వాజేడు, విశాలభారతి:**

వార్షిక తనిఖీల్లో భాగంగా పేరూరు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా.శబరిష్ ఐపిఎస్ తనిఖీ చేసారు. స్టేషన్ రిసెప్షన్ లో గల రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని ని సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ పేరూరు పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు చతిస్గడ్ తో అంతర్రాష్ట్ర సరిహద్దు ను కలిగి ఉన్నందున మావోయిస్టు ల కదలికలపై నిఘా ఉంచాలని గంజాయి రవాణా పై ఎక్కువగా దృష్టి సారించాలని ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రత కై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదు అందగానే విచారణ చేపట్టాలని ఎఫ్ ఐ ఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్పి డిసి ఆర్ బి రాములు, సిఐ వెంకటాపురం కుమార్ పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

**అడవిదేవులపల్లి, విశాలభారతి:**

పోలీసు స్టేషన్‌ను డిఎస్పి రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరువుల గోడౌన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

- **రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**
- **మండల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**


**నడిగూడెం, విశాలభారతి:**

మండల పరిధిలోని వల్లపురం గ్రామంలో శుక్రవారం కోదాడ శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో 39.5 లక్షలతో నిర్మించిన ఎరువుల గోడౌను ప్రారంభించారు. అనంతరం సిరిపురం గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి నూతన పాలక మండలి సభ్యులచే ఎమ్మెల్యే సమక్షంలో ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ వినతి పత్రం అందించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పరిష్కరిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాగిత రామచంద్రపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీకి 25 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించారు. సిసి రోడ్లు, మరియు ఎస్సీ కాలనీలో గల పాఠశాలలో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి నూతన భవనమునకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఓ పద్మ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, మండల తాసిల్దార్ సరిత, నడిగూడెం ఎండిఓ సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయకుమారి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లావణ్య, ఏపి ఎం రామలక్ష్మి, నడిగూడెం పిఎస్ఈఎస్ చైర్మన్ కొల్లు రామారావు, రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

## గోడౌన్ శిలాఫలకంలో డైరెక్టర్ పేరు మిస్సింగ్

**నడిగూడెం, విశాలభారతి:**

మండల పరిధిలోని వల్లపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో 39.50 లక్షల రూపాయలతో మాజీ పిఎసిఎస్ చైర్మన్, ప్రస్తుత పీఏసీఎస్ డైరెక్టర్ పుట్టా రమేష్ నిర్మించిన ఎరువుల గోడౌను, ప్రస్తుత చైర్మన్ కొల్లు రామారావు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యేతో ప్రారంభించిన శిలాఫలకంలో డైరెక్టర్ గా ఉన్న పుట్టా రమేష్ పేరు శిలాఫలకంలో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. శిలాఫలకంలో పేరు పెట్టకపోవడంపై మర్మమేమిటో అని అక్కడకు వచ్చిన రైతులు, గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.






## టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**నడిగూడెం, విశాలభారతి:**

మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా పార్టీ సభ్యత్వం నమోదు చేయాలన్నారు. కార్యక్రమములో మాజీ రాష్ట ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు నియోజక వర్గ బాద్యులు ముత్తినేని సైదాయ్య గారు, కొల్లు నరసయ్య గారు,చాపల శ్రీను, కట్ట నరేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరావు, థామస్, కొల్లు గణేశ్,రఫీ, గోలి వెంక్కన, మామిడి వెంకన్న, ఫాయాజ్,ఎల్లయ్య, అరవింద్, అశోక్, అభిరామ్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం, 09.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# ఏకలవ్య కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్ కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏఐవైహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏకలవ్య కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కార్పొరేషన్ కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు.కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు నియమించకపోవడంతో ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఎరుకల హక్కుల కోసం నిఖార్సుగా పోరాడుతున్న ఏఐవై హెచ్ పి ఎస్ నాయకత్వానికి కార్పొరేషన్ చైర్మన్,ఇతర పదవుల్లో నియమించి గౌరవించాలన్నారు. దళారి సంఘాలకు కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే సామాజిక వర్గం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.వై హెచ్ పి ఎస్ గత రెండు దశాబ్దన్నర కాలంగా ఎరుకల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నడిగడ్డ శ్రీనివాస్, నడిగడ్డ సంపత్,నడిగడ్డ సదానందం,నడిగడ్డ సోమయ్య,నడిగడ్డ సందీప్, కూతాటి వేణు,అంగిడి ఎల్లయ్య,నడిగడ్డ అంజి, నడిగడ్డ వీరసోములు, ఉప్పలయ్య,వీరేష్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**దేవరుప్పల, విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కేకును కట్ చేసి దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, ఎస్సి, ఎస్టీ, బీసీ అధ్యక్షులు,యూత్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగల బాటలో పయనిదద్దాం

- దేవిడ్ కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి



**నూతనకల్, విశాలభారతి:** సమ సమాజ స్థాపన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల బాటలో పయనిద్దాం అంటూ సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ అన్నారు. విప్లవ ఉద్యమంలో అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు అందులో భాగంగానే నూతనకల్ మండల కేంద్రంలో గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం నందు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏం. డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి మార్క్సిస్టు సిద్ధాంత కర్తగా 30 సంవత్సరాలు భారత విప్లవోద్యమానికి ఎనలేని కృషి చేసి ఆయన జీవితంలో 17 సంవత్సరాలు రహస్య జీవితాన్ని గడిపారని కొనియాడారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయింపచేసి అనేక ఉద్యమాలను కొనసాగించారని అన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అతివాద,మితవాద పెడ ధోరణులపై పోరాడారని అన్నారు. దేశ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను, జరుగుతున్న ఘటనలపై ఎప్పటికప్పుడు స్పందించి కార్యకర్తలకు, కామ్రేడ్స్ కు అవగాహన కల్పించేవారు అని అన్నారు. సి పి రెడ్డి రచనలు సులభమైనశైలిలో ఉండేవని క్రింది స్థాయి వారికి కూడా అర్థమయ్యే విధంగా ఉంటాయని వివరించారు. కామ్రేడ్ సిపి రెడ్డి జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయమైన దని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకొని సమకాలీన సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, అల్లుబెల్లి వెంకట్ రెడ్డి,అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరుల ఆశయాలకు అంకితమవ్వాలి

- బీసీ రాష్ట్ర నేత ధనుంజయ నాయుడు

**పాలకీడు, విశాలభారతి:** అమరవీరులు చూపిన ఆశయాల బాటలో పయనిస్తూ వారి ఆశయాలను సాధించేదిశగా అందరూ కంకణ బద్దులు కావాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన నేరేడుచర్లలో జరిగిన దివంగత నేత, పాల్వాయి రమేశ్ మరియు మెలుసు బిక్ష వమ్మ సంతాప సమావేశాలలో పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ స్వచ్ఛంద సేవా కార్యకర్తగా, ఆధ్యాత్మిక భావాలతో మెలిగి సామాజిక బాధ్యతతో జీవించి నిరంతరం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అజాతశత్రువుగా జీవితాన్ని కొనసాగించిన రమేష్ జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని ఆయన స్లాగించారు. అలాగే, పేద కుటుంబంలో పుట్టినప్పటికీ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన మెలుసు బిక్షవమ్మ తన సంతానాన్ని తీర్చిదిద్దడంలో సఫలీకృతులయ్యారని ఆమె మృతి బీసీ ఉద్యమానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమాలలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షులు, ఊదరవెంకన్న ఏఐస్ఎఫ్ జిల్లా కుమార్,కొమ్రరాజు వెంకట్, బీసీ సంఘం నాయకులు బెల్లంకొండ శేఖర్, మెలుసు జనార్ధన్, చిలక రాజు, నాగరాజు పాల్గొన్నారు.



# ఆర్ వి ఫౌండేషన్"మెగా రక్తదాన శిబిరం"

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహణ.
- భారీగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ సౌజన్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ తుంగతుర్తి రవి ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అందులో జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రేవంతన్న జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం చేయటం సంతోషకరమణి, అలాగే తుంగతుర్తి రవి RV ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామజిక కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.

అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరాలను పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,సుమారు 200 మందికి పైగా దాతలు రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల మేయర్లు,డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు,నాయకులకు మేడ్చల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ అధ్యక్షులు,అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, రక్త దాన కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేషన్ ప్రజలకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.





# ఇండియాలో హైడ్రోజన్ ఆధారిత వాహనాలు

- సొంత టెక్నాలజీతో త్వరలోనే ప్రారంభం
- హై సెల్ ఎంగేజ్ స్టార్టప్ సంస్థ ఫౌండర్ కలిదిండి వేణు వర్మ వెల్లడి

**శేరిలింగంపల్లి - విశాల భారతి** హై సెల్ ఎంగేజ్ అనే స్టార్టప్ కంపెనీ భరత దేశంలోనే సొంత టెక్నాలజీతో హైడ్రోజన్ బస్సు నడిపే స్టార్టప్ అని హై సెల్ ఎంగేజ్ సంస్థ ఫౌండర్ కలిదిండి వేణు వర్మ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మాదాపూర్ లోని టీ హైవ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా కలిదిండి వేణువర్మ మాట్లాడుతూ పెట్రోల్ బంక్ ల మాదిరిగానే, హైడ్రోజెన్ బంక్ లు కూడా వుంటాయన్నారు.హైడ్రోజన్ నింపిన వాహనం స్టార్ట్ అయ్యినప్పుడు ట్యాంక్ లో నుంచి హైడ్రోజెన్ ని తీసుకొని దానితో పాటు గాలి లో ఉన్న ఆక్సిజను ను కూడా తీసుకుంటుందన్నారు.హైడ్రోజన్,ఆక్సిజన్ కలవటం ద్వారా ఉత్పత్తి అయ్యే శక్తి తో వాహనం నడుస్తుందిని తెలిపారు.పెట్రోల్, డీజిల్,ఎలక్ట్రిక్ వాహనాల లాగా హైడ్రోజన్ వాహనానికి పోగా రాదు కేవలం ఆవిరి మాత్రమే బయటకు విడుదల చేస్తుందని,దీని వల్ల కాలుష్యం అనేది అసలు ఉండదని, ఫుల్ ట్యాంక్ హైడ్రోజన్ తో నింపితే 600 700 కీమీ వరకు మైలేజ్ వస్తుందన్నారు. జర్మనీ,స్పెయిన్ దేశాలలో మా పరిశోధకులు హైడ్రోజెన్ బస్సు లు,ట్రక్ లు నాలుగు సంవత్సరాల ముందే నడుపుతున్నరని తెలిపారు. ప్రస్తుతం మన దేశంలోని నాలుగు రాష్టాల ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నామన్నారు.ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ లో ప్రముఖ వ్యక్తి ఆక్సల్ ఏంజెల్లీ కూడా ఈ స్టార్టప్ కు సేవలు అందిస్తున్నారని వేణు వర్మ తెలిపారు. వోక్స్ వ్యగన్ మాజీ సీఈఓ ఐన డాక్టర్.ఫ్రాంక్ లూఇచ్మాన్ కూడా ఈ కంపెనీ వ్యవస్థపాకుల లో ఒకరని పేర్కొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుల సేవలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి** తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాస భారతీయులు సంపూర్ణ సహకారం అందించడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అన్నదమ్ములు గత 30 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తూ, తాము చదువుకున్న పటాన్ చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాసరచన ఉపన్యాస పోటీల విజేతల బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావెంజర్ల కు సంబంధించిన జీతభత్యాలు అందించడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ప్రభాస్ భారతీయులు వెంకటేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఓటు లేదా..? నమోదు చేసుకోండి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ప్రత్యేక క్యాంపును ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.బూత్ లెవెల్ అధికారులు తమ కార్యాలయాల్లో 9, 10 తేదీల్లో అందుబాటులో ఉంటారని కొత్తగా ఓటర్లు నమోదుతో పాటు, ఓటర్ల లిస్ట్ లో ఉన్న తప్పులను సరి చేసుకోవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే తప్పులు ఉంటే సరి చేసుకోవచ్చని అన్నారు.

# ధాన్యం కొనుగోలుకు ఎదురుచూపులు



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** వరి కోతలు మొదలై 20 రోజులు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటని , ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రైతుల కుప్పలు పోసుకొని కల్లాల దగ్గర పడికాపులు కాస్తున్న పట్టించుకోకపోవడం ఏంటి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. రెండు రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించిన , నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదని ఆయన దుయ్య బట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులను కేటాయించకపోవడంతో కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లకు బ్యాంక్ గ్యారంటీల లింకు పెట్టడంతో వారు ముందుకు రాకపోవడంతో ధాన్యం కొనుగోలుపై అడుగులు ముందుకు పడడం లేదని ఆయన విమర్శించారు. కరోనా కష్టకాలంలో కూడా గ్రామాలకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని రైతులు అడుగడుగున గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ పంట కాలానికి రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పంటలను కూడా కొనలేక రైతులను ముంచిందని అన్నారు. దళారులకు , ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయడానికి , 500 బోనస్ ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు చేయడం లేదని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం లోగా ధాన్యం కొనుగోలు ప్రారంభించకుంటే కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణా రెడ్డి, ఏర్పుల చంద్రయ్య, బుగ్గ రాములు, చీరాల రమేష్, మొద్దు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
09.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు, విశాల భారతి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కడ్తాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ నిర్వహించి, పండ్లను పంపిణి చేశారు. అనంతరం పీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఏకైక ప్రజా నాయకుడు ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతిక్షణం అలుపెరుగని పనిచేస్తున్న నాయకుడన్నారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాలకు న్యాయం కలుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అన్ని రంగాలలో దూసుకెళ్తుందని, తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని, ప్రభుత్వ పథకాలతో పేద ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. విద్య, ఉద్యోగ,ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉండడం కులగణన లేకపోవడమే ప్రధాన కారణమని భావించి, ఎన్నికల ముందు కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్టుగానే కులగణన కు శ్రీకారం చుట్టిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సుధీని రాంరెడ్డి,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్య నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆసిఫ్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, మాజీ సర్పంచ్ వేణు పంతులు, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, బిక్షపతి, లక్ష్మణ్ నాయక్, మాలె మల్లేష్, బుచ్చయ్య, శ్రీరాములు, వెంకటయ్య, అజ్గర్ అలీ, శంకర్, మల్లయ్య, మంకీ శ్రీను, కృష్ణ, లకృతి నాయక్, జవహర్ లాల్, మోత్యా నాయక్, శేఖర్, క్యామ రాజేష్, స్టాలిన్, ఎర్రోళ్ల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్, బోస్ రవి, విజయ్, రాజేందర్ గౌడ్, మహేష్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఆర్మూర్, విశాల భారతి**

ఆర్మూర్ లోని గుండ్ల చెరువులో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శుక్రవారం చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని దాదాపు 27 లక్షల 96వేల చేప పిల్లలను 190 చెరువులోకి విడుదల చేశామని తెలిపారు. గ్రామాల్లో చెరువుల శిఖం భూమిని కబ్జా చేస్తే సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి ఆంజనేయులు, పెంటన్న, కంశెట్టి గంగాధర్, చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి

- సేవల్లో దేశంలోనే ఏడవ స్థానంలో నిలవడం ప్రశంసనీయం
- త్వరలో 1.5 కోట్ల రూపాయలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి**

ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్ చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతో పాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల శానిటేషన్ సరిగా చేయడం లేదని సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యులు, సలహా సంఘం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. ఇటీవల కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్ చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించడం పట్ల ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని అభినందించారు. త్వరలోనే అవార్డు రావడంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిని సన్మానించబోతున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్,. మురుగునీటి సమస్య, పెయింటింగ్, నీటి సంపు మోటార్లు, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో పైన పేర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వీటితోపాటు అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, కమిటీ సభ్యులు గాయత్రి పాండు, కంకర సీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.



# ప్రజల నాయకుడు సిఎం రేవంత్ రెడ్డి

- చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు
- విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- డైట్ , కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి, విశాల భారతి:**

సిఎం రేవంత్ రెడ్డి ప్రజల నాయకుడు అని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగంధర్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిత్యం ప్రజా శ్రేయస్సుకై పనిచేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచడం హర్షణీయమన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురువయ్య గౌడ్, పేరెంట్స్ కమిటి చైర్మన్ రాజు, బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## కలికోట శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా
# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మినుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్లోని శ్రీహరి నగర్ లో యూత్ కాంగ్రెస్ సీనియర్ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై కేకును కట్ చేసి చిన్న పిల్లలకు పండ్లు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు కాలికోట మహేష్, శ్రవణ్,బాలరాజ్, సాదు ప్రతాపరెడ్డి, తూము వినయ్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్ ,సంతు, చిన్నుపాషా సచిన్, శ్రీను, హుస్సేన్ ,డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్పూర్ ,డివిజన్ మహిళా అధ్యక్షురాలు మారుతి స్వరూప గౌడ్, జహంగీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. మూసాపేటలో చున్నుపాషా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిన్ను పాషా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు
# సందర్భంగా అన్నదానం

**హైదరాబాద్, విశాలభారతి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 55వ పుట్టిన రోజు వేడుకలను అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాప అధ్యక్షుడు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎన్ జె కాన్సర్ ఆసుపత్రి ప్రాంగణములో కేక్ కట్ చేసి, సుమారు వెయ్యి మంది రోగులకు వారి సహాయకులకు అన్న దానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆకాక్షించారు.. ముఖ్యమంత్రి పేరిట అన్న దానం చేసి పేదల కడుపు ఒక పూట నింపినందుకు సంతోషముగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఎం ఎన్ జె కాన్సర్ ఆసుపత్రి సంచాలకులు శ్రీనివాసులు విచ్చేసినారు. కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, సహాధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గం శ్రీ ఖాలెద్ అహ్మద్ వైదిక్ శస్త్ర, మొఖీమ్ , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలి

**ఆమనగల్లు, విశాల భారతి :**

సమగ్ర కుటుంబ సర్వే ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు, గ్రామ పంచాయతీలలో ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సర్వే చేస్తూ ఇండ్లకు స్టిక్కరింగ్ వేస్తున్నారు. ఈ సర్వేను మండల అధికారులు పర్యవేక్షిస్తూ తగు సలహాలు సూచనలు చేస్తూ సర్వేకు సహకరించాలని కోరుతున్నారు. అమనగల్లు పట్టణంలోని ఆదర్శ నగర్ కాలనిలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కరింగ్ వేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ యంఎ ఖలీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సమగ్ర సర్వే అధికారులకు ప్రజలు సహకరించాలని అన్నారు. కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈయుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, నాయకులు రఫీ, సలీం, నర్సింహ తదితులు పాల్గొన్నారు.





# రూ.2 కోట్ల సొంత నిధులతో సూర్య భగవాన్

- దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన
- దేశంలోనే అత్యంత భారీ స్థాయిలో సూర్య దేవాలయం నిర్మాణం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఛట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు

**పటాన్ చెరు,విశాలభారతి**

ఉత్తర భారతీయుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల రూపాయల సొంత నిధులతో పటాన్ చెరు సాకి చెరువు కట్టపైన అత్యంత సుందరంగా, అన్ని సౌకర్యాలతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతీయులు సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించే చట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడి దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నివసిస్తున్న ఉత్తర భారతీయుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ వారి అభివృద్ధికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, గూడెం విక్రం రెడ్డి, పృథ్వీ రాజ్, శ్రీధర్ చారి, సందీప్ శా, కిషన్, సంజయ్ సింగ్, ఉత్తర భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
శనివారం, 09.11.2024
హైదరాబాద్


## చేతులు కలిపిన హోంబలే ఫిల్మ్స్, రెబల్ స్టార్ ప్రభాస్



రెబల్ స్టార్ ప్రభాస్, హోంబలే ఫిల్మ్స్ మ్యాసీవ్ స్కేల్ లో రూపొందే మూడు మెగా సినిమాల కోసం చేతులు కలిపారు. ఈ హిస్టారికల్ కొలాబరేషన్ లో సలార్ పార్ట్ 2 తర్వాత, ఎడిషినల్ గా రెండు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రానున్నాయి. ఇది ఇప్పటి వరకు ప్రభాస్, ప్రొడక్షన్ హౌస్ మధ్య జరిగిన లార్జెస్ట్ డీల్ సూచిస్తూ, కొత్త అధ్యాయానికి నాంది పలికింది. హోంబాలే ఫిల్మ్స్ హై-క్యాలిబర్, బిగ్గెస్ట్ స్టార్స్ తో చేసే ప్రాజెక్ట్స్ లైనప్ ని కొనసాగుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక సినిమాలు భారతీయ ప్రేక్షకులకు అద్భుతమైన మూవీస్ అందించాలనే హోంబాలే విజన్ పునరుద్ఘాటిస్తున్నాయి. హోంబలే ఫిల్మ్స్ అద్భుతమైన కంటెంట్ తో, కమర్షియల్ గా సక్సెస్ ఫుల్ చిత్రాలకు పేరుగాంచిన విజనరీ నిర్మాణ సంస్థగా ఎదిగింది. KGF చాప్టర్ 1, KGF చాప్టర్ 2, కాంతార, సలార్ 1 ప్రపంచవ్యాప్త విజయాలతో హోంబలే అద్భుతమైన లైనప్‌ను నిర్మించింది. ఇందులో ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార 2, KGF చాప్టర్ 3 అలాగే ప్రభాస్‌తో కొత్త వెంచర్‌లు ఉన్నాయి. ఇండియన్ సినిమాస్ లో అత్యంత డిమాండ్ ఉన్న సూపర్ స్టార్‌లలో ఒకరైన ప్రభాస్, హోంబలే ల్యాండ్‌మార్క్ చిత్రం సలార్ 2తో పాటు రాజా సాబ్, స్పిరిట్, కల్కి 2, ఫౌజీతో ఎక్స్‌ట్రార్డినరీ ప్రాజెక్ట్‌లను తీసుకువస్తున్నారు. హోంబలేతో మల్టీ-ఫిల్మ్స్ డీల్ భారతదేశంలోని ప్రముఖ నిర్మాణ సంస్థతో అతని గొప్ప అనుబంధాన్ని సూచిస్తోంది, హోంబాలే బ్యానర్‌లో నాలుగు చిత్రాలను హెడ్‌లైన్‌గా ఉంచింది. ప్రభాస్ లాంటి సూపర్ స్టార్ నుంచి మూడు బ్యాక్-టు-బ్యాక్ ప్రాజెక్ట్ డేట్స్ ని పొందడం ఒక రేర్ అచీవ్మెంట్, విజన్ తో కూడిన ఈ కొలాబరేషన్ ఇరువురి కాన్ఫిడెన్స్ ని నొక్కి చెబుతుంది. అన్ని పరిశ్రమలను ఏకీకృతం చేసి, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మార్కెట్‌ల నుంచి మెయిన్ స్ట్రీమ్ బిజినెస్ ని పొందగలిగే బిగ్గెస్ట్ స్టార్ ప్రభాస్. KGF 1, KGF 2, సలార్ పార్ట్ 1 వంటి సినిమాతో హోంబలే విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన సలార్ పార్ట్ 2తో భాగస్వామ్యం ప్రారంభమవుతుంది. హోంబాలేతో కలిసి ప్రభాస్ మరపురాని చిత్రాలను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. అది అతని మాగ్నటిజం ప్రజెంట్ చేస్తోంది. బిగ్ స్క్రీన్స్ పై ఎంటర్ టైన్మెంట్ ని రీడిఫైన్ చేయడానికి మూడు మెగా సినిమాల కోసం చేతులు కలిపిన హోం చిస్తోంది, హోంబాలే బ్యానర్‌లో నాలుగు చిత్రాలను హెడ్‌లైన్‌గా ఉంచింది. ప్రభాస్ లాంటి సూపర్ స్టార్ నుంచి మూడు బ్యాక్-టు-బ్యాక్ ప్రాజెక్ట్ డేట్స్ ని పొందడం ఒక రేర్ అచీవ్మెంట్, విజన్ తో కూడిన ఈ కొలాబరేషన్ ఇరువురి కాన్ఫిడెన్స్ ని నొక్కి చెబుతుంది. అన్ని పరిశ్రమలను ఏకీకృతం చేసి, హిందీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మార్కెట్‌ల నుంచి మెయిన్ స్ట్రీమ్ బిజినెస్ ని పొందగలిగే బిగ్గెస్ట్ స్టార్ ప్రభాస్. KGF 1, KGF 2, సలార్ పార్ట్ 1 వంటి సినిమాతో హోంబలే విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన సలార్ పార్ట్ 2తో భాగస్వామ్యం ప్రారంభమవుతుంది. హోంబాలేతో కలిసి ప్రభాస్ మరపురాని చిత్రాలను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. అది అతని మాగ్నటిజం ప్రజెంట్ చేస్తోంది.

## నేను పాన్ ఇండియా మూవీస్ చేసేందుకు స్ఫూర్తినిచ్చింది సూర్య 'కంగువ

: ఎస్ఎస్ రాజమౌళి



స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ' సినిమా ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు 'కంగువ' ప్రీ రిలీజ్ ఈవెంట్ ను దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ తెలుగు సినిమాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా మిగతా ప్రాంతాలకు తీసుకెళ్లాలని నాకు ఇన్సిపిరేషన్ కల్గించిన హీరో సూర్య. గజినీ టైమ్ లో సూర్య తన సినిమాలను తెలుగులో ప్రమోట్ చేసుకోవడం, తెలుగు ప్రేక్షకుల దగ్గరకు చేర్చడానికి చేసిన ప్రయత్నాన్ని కేస్ స్టడీగా నా ప్రొడ్యూసర్స్, హీరోలకు చెబుతుండేవాడిని. తెలుగు ప్రజల ప్రేమను సూర్య ఎలా పొందాడో, మనం కూడా తమిళ ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజల ప్రేమను పొందాలని చెబుతుండేవాడిని. నేను పాన్ ఇండియా మూవీస్ చేసేందుకు స్ఫూర్తినిచ్చింది సూర్యనే. సూర్య నేను గతంలో ఓ సినిమా చేయాలనుకున్నాం. కుదరలేదు. సూర్య ఒక ఫంక్షన్ లో చెప్పాడు అతను నాతో సినిమా చేయడాన్ని మిస్ అయ్యానని, కానీ సూర్యతో సినిమా చేసే అవకాశం నేను మిస్ అయ్యాను. సూర్య నటన, ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్ నాకు చాలా ఇష్టం. సూర్య ఫిలింమేకర్స్ కంటే స్టోరీస్ ను సెలెక్ట్ చేసుకుని జర్నీ చేస్తున్నాడు. అతని డెసిషన్ ను గౌరవిస్తాను. ఒక సినిమాను గొప్ప లొకేషన్ కు వెళ్లి షూట్ చేయడం కష్టం. క్రూ అంతా అక్కడికి తీసుకెళ్లాలి. పెద్ద స్టూడియోలో షూటింగ్ చేయడం కూడా కష్టమే. కానీ కంగువ సినిమాను చాలా రేర్ లొకేషన్స్ లో సెట్స్ వేసి మరీ షూట్ చేశారు. మీరు పడిన కష్టం మేకింగ్ వీడియోలో తెలుస్తోంది. మీ టీమ్ కష్టమంతా సినిమా రిలీజ్ అయ్యాక విజయం రూపంలో ప్రతిఫలంగా దక్కుతుందని నమ్ముతున్నాను. కంగువ లాంటి సినిమాను థియేటర్స్ లోనే చూడాలి. అప్పుడే ఆ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ పొందుతారు. ఈనెల 14న కంగువను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు.

## విడుదలకు సిద్ధమైన M4M (Motive For Murder)



తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసేలా.. సిల్వర్ స్క్రీన్‌పై మునుపెన్నడూ చూడని థ్రిల్లింగ్ సబ్జెక్టుతో రాబోతున్న చిత్రం M4M (Motive For Murder). తెలుగుతో పాటు ఐదు భాషలలో దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రయూనిట్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒకే ఒక కిల్లర్ క్యారెక్టర్ కనిపిస్తుంది. ఈ రెడ్ కలర్ పోస్టర్ చూస్తుంటే ఈ కిల్లర్ పూర్తిగా డిఫరెంట్ గా.. నా రూటు వేరు అన్నట్లు ఉంది. ఆ పోస్టర్ డిజైన్, M4M టైటిల్ చూస్తుంటే హాలీవుడ్ సినిమా రేంజ్‌లో కనిపిస్తూ ఆ ఫీల్ కలుగుతుంది. ఈ సందర్భంగా దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ.. కంటెంట్ ఈజ్ ద కింగ్ అనే ప్రిన్సిపల్‌తో M4M (Motive For Murder) మూవీని తెరకెక్కించినట్టు చెప్పారు. సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ సబ్జెక్టుతో తెరకెక్కించిన ఈ చిత్రం ఇండస్ట్రీలో ఏ ఫెదర్ ఇన్ క్రౌన్ అవ్వబోతోందన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్, మర్డర్ మిస్టరీ జోనర్లో ఇదొక కలికితురాయి నిలుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే M4M ను ఐదు భాషలలో వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నామన్నారు. టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు అమెరికాలోనూ ఈ సినిమా ప్రమోషన్స్ మొదలయ్యాయని చెప్పారు. వసంత్ అందించిన మ్యూజిక్, ఆనంద్ పవన్ చేసిన ఎడిటింగ్, సంతోష్ షానమోని కెమెరా పనితనం.. వంటి తమ టీమ్ వర్క్ హాలీవుడ్ రేంజ్‌లో వచ్చాయని ప్రశంసించారు.



## కిరణ్ అబ్బవరం హార్డ్ వర్క్, టాలెంట్ కు దక్కిన ఫలితమే "క" విజయం

ప్రముఖ నిర్మాత దిల్ రాజు

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ "క" బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్ గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు డిక్లేర్ చేస్తున్నాయి. "క" సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్ గా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. "క" సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ తో "క" సినిమా దిగ్విజయంగా రెండో వారంలోకి అడుగుపెడుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర గ్రాండ్ సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ - "క" సినిమా కంటెంట్ మొదటి నుంచీ చూస్తున్నాను. దాదాపు అంతా యంగ్ టీమ్ ఈ సినిమాకు వర్క్ చేశారు. ఈ సారి దీపావళికి బాక్సాఫీస్ దగ్గర భారీ పోటీ నెలకొంది. ఈ పోటీలో కూడా ఐదు సినిమాలు విజయాలు సాధించాయి. ఇలాంటి దీపావళి మరోసారి వస్తుందా లేదా అనేది చెప్పలేం. ఆ పోటీలో "క" సినిమా తట్టుకుని నిలబడి ఘన విజయాన్ని అందుకోవడం మామూలు విషయం కాదు. మీరంతా మీ సినిమాను నమ్ముకుని హార్డ్ వర్క్ చేశారు. మీ టీమ్ అందరినీ ఒకసారి పర్సనల్ గా కలిసి మాట్లాడుతాను. "క" సక్సెస్ మీట్ వేదిక మీద ఉండటం మాకూ సంతోషాన్ని ఇస్తోంది. ఈ మూవీ టీమ్ కు నా అభినందనలు. మీరు తర్వాత ఎన్ని విజయాలు సాధించినా, కెరీర్ ఎర్లీ డేస్ లో సాధించిన సక్సెస్ లే మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. కిరణ్ ఏ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి తన కష్టంతో, ప్రతిభతో నిలదొక్కుకున్నాడు. ఇలాగే అతను మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. ఇక్కడ ఎవరూ ఎవరికి సపోర్ట్ చేయరు, గెస్ట్ లుగా రారు. మన సినిమానే, మన టాలెంటే మనల్ని కాపాడుతుంది. అన్నారు.

## కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం..
## 'జాతర' నిర్మాత శివశంకర్ రెడ్డి



సతీష్ బాబు రాటకొండ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'జాతర'. దీయా రాజ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ ఎల్ సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మించారు. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్ తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో 'జాతర' తెరకెక్కింది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 8న థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో నిర్మాత శివ శంకర్ రెడ్డి చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. సాయి కుమార్, వినోద్ కుమార్ కాంబోలో ఇది వరకు ఓ సినిమాను నిర్మించాను. నాకు సినిమాలంటే చాలా ఇష్టం. ఈ క్రమంలో నా స్నేహితుడు సతీష్ చెప్పిన ఓ పాయింట్ చాలా నచ్చింది. అదే జాతర కథ. సతీష్ బాబు ఈ జాతర కథను యథార్థ సంఘటనల ఆధారంగా రాసుకున్నారు. నాకు కథ చాలా నచ్చింది. అందుకే సినిమాను నిర్మించాను. చిత్తూరు జిల్లాలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ కథను సతీష్ బాబు రాశారు. 18 గ్రామాలకు కాపు కాసే దేవత.. చుట్టూ ఈ కథ తిరుగుతుంది. విజువల్ వండర్‌గా ఈ సినిమా ఉంటుంది. టెక్నికల్‌గా హై స్టాండర్డ్‌లో ఈ మూవీ ఉంటుంది. ప్రసాద్ కెమెరా వర్క్ అందరినీ మెస్మరైజ్ చేస్తుంది. సీజీ వర్క్ కూడా చక్కగా కుదిరింది. ప్రణవ్ అందించిన పాటలు, ఇచ్చిన ఆర్ఆర్ సినిమాకు ప్రాణంగా నిలుస్తుంది. జాతర చిత్రాన్ని మూడు షెడ్యూల్స్‌లో 73 రోజుల పాటు చిత్రీకరించాం. షూటింగ్ చేసినన్ని రోజులు వర్షం పడుతూనే వచ్చింది. కానీ ఎప్పుడూ షూటింగ్‌కు ఆటంకం కలగలేదు. అదంతా కూడా పాలేటమ్మ మహిమ అని నేను నమ్ముతాను. మాకు ఎక్కడా కూడా అంతరాయం కలగలేదు. జాతర చిత్రానికి అందరూ కొత్త వాళ్లే పని చేశారు. టెక్నికల్ టీం కూడా కొత్తదే. కానీ చాలా అనుభవం ఉన్నవాళ్లు తీసిన చిత్రంలా ఉంటుంది. అందరూ ప్రాణం పెట్టి ఈ జాతర కోసం పని చేశారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా తెరకెక్కించాం. మా చిత్రంలో ఎక్కడా కూడా అసభ్యత అనేది ఉండదు. సెన్సార్ వాళ్లు ఎక్కడా మాకు కట్స్ చెప్పలేదు. సినిమా అంయతా ఒకెత్తు అయితే.. చివరి 20 నిమిషాలు ఇంకో ఎత్తు అని ప్రశంసించారు. అందరూ చూడదగ్గ చిత్రాన్ని తీశామని అన్నారు. ప్రీమియర్ల నుంచి కూడా మాకు మంచి రెస్పాన్స్ వచ్చింది.

## కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి ప్రారంభించిన "కేతినేని డిజిటల్స్"

డిజిటల్ రంగంలో సరికొత్త ఒరవడి ప్రారంభమైంది. మినీ థియేటర్(11.2), ఎల్ ఈడి స్క్రీన్స్, ఎల్ ఈడి స్టాండీస్, మినీ కాన్ఫరెన్స్ హాల్ ,వంటి ఎలక్ట్రానిక్ రంగంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ కేతినేని స్టూడియోస్ నేడు ప్రారంభమైంది. అమీర్ పేట లోని లైఫ్ స్టైల్ బిల్డింగ్ ఎదురుగా కేతినేని డిజిటల్స్ ప్రారంభోత్సవం కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నరు బండారు దత్తాత్రేయ, డైరెక్టర్ yvs చౌదరి, కె.లక్ష్మణ్,కేతినేని డిజిటల్ అధినేత, మరియు అమీర్ పేట కార్పొరేటర్ కేతినేని సరళ, కళామందిర్ కళ్యాణ్, మా ఆర్ట్స్ అధినేత చింతల రామారావు, చింతల రవి కుమార్, చెన్నుపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.